*SAVE THE DATE*

# తెలుగు కళా సమితి
# TELUGU FINE ARTS SOCIETY



## "Vikrutinama" UGADI Celebrations




On Saturday, April 24th , 2010

VENUE TO BE ANNOUNCED LATER

## సంక్రాంతి సంబరాలు

అవనిపై వెలసిన రంగవల్లులు
ఆకాశాన ఎగిరే గాలిపటాలు
అందంగా అలరించే బొమ్మలకొలువులు
అందరిని మురిపించే పిండివంటల ఘుమఘుమలు
వీధిలో హరిదాసు పాడే కీర్తనలు
ఊరిలో కోడిపందాలతో ఎన్నో సరదాలు
ఇలలో సంక్రాంతి సంబరాలలో నిండిన పల్లెలు
మదిలో జ్ఞాపతాలలో నింపిన తీపిగుర్తులు
బంధుమిత్రుల రాకతో ఇంట ఆనందపరవళ్ళు
రంగుముగ్గులమధ్య గొబ్బెమ్మలతో ముంగిళ్ళు
రేగిపళ్ళతో కలిపిపోసే భోగిపళ్ళు
సంక్రాంతి పండగ సంబరాలకు ఆనవాళ్ళు
మకర సంక్రాంతి శుభాకాంక్షలతో. . .

\- కోవెల వసుధ

## వికృతి

క. వికృతి యనగా నిఘంటువు
"వికార" మని తెల్పు; దురిత విహ్వలమౌ నే
లకు కనుఱెప్పలు తెఱచెడు
ప్రకారముగ పొంగు దివ్యలహరిగ రమ్మీ.

క. అలనాటి సత్య సంధత
కలమి దెసన్ మిన్నునంటు కాంక్షార్ఝురి పొం
గులలో కొట్టుకు పోయెడి
విలయముపై నీ వికార భీతి బఱుపుమా.

క. పలుకు గడికి, పరసుఖముకు,
పలవించుచునున్న పూర్వ భారత భువిలో
పులకించు నసాంఘికమౌ
విలువల వడి నేడు ప్రకృతి వేదన చెందనే.

క. వికృతి వని శంక గల వా
రికి తెల్పుము, సర్వలోక లీలోద్గత రీ
తికి దర్పణ మీవని, నీ
ప్రకృతిని కనగల్గ తెల్వి బడయుడటంచున్ .

క. అనితర సాధ్య క్రమ సం
జనితానంద ప్రఫుల్ల సంభవ మటులనే
కొనలేని గమన ధాటిని
కనవచ్చితి వమ్మ మమ్ము కనుపండువుగా.

క. చలనము నిలువని కాలము
తళతళలో నేటి క్రొత్త తళ్కువు, మా క
న్నుల కింపగు నవ్యద్యుతి
విలసనమా, స్వాగతమ్ము వినతిన్ వికృతీ.

అర్థములు: దురిత: పాపము; విహ్వలము: భయాదులచేత అవయములు స్వాధీనం తప్పిన; లహరి: పెద్ద అల; కాంక్షార్ఝురి: కోరికల సెలయేరు; విలయము: ప్రళయము; గడి: ఎల్ల; సర్వ ...రీతి: అన్నిలోకములలోని విధములను భేదించుకొని పై కుఱికిన తెఱగు; దర్పణము: అద్దము ; అనితర...సంభవము: ఇతరులకు అలవి కాని వరుసలో కల్గిన సంతోషము యొక్క పరిపూర్ణమైన పుట్టుక; కొన: చివర; ద్యుతి: కాంతి.

\- వేమూరి వేంకట రామనాథం